Crime Mirror
QR Code
https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

హైదరాబాద్
21-10-2024
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:12
సంచిక: 348

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

# గ్రూప్-1 మెయిన్స్‌పై పట్టువీడని సర్కారు

**వాయిదా కోసం అభ్యర్థులు,నిరుద్యోగుల డిమాండ్.. పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేసిన ప్రభుత్వం**

- తమకు అన్యాయం జరుగుతుందంటూ మళ్లీ రోడ్డెక్కిన అభ్యర్థులు
- అభ్యర్థులకు బాసటగా ప్రతిపక్షాలు.. వాయిదా వేస్తే నష్టమేంటనే ప్రశ్నలు
- అన్యాయం జరగకపోతే ఆందోళనలను ఎందుకు అణచివేస్తున్నారన్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి
- ఎవరికి నష్టం జరగదని టీపీసీసీ చీఫ్‌గా భరోసా ఇస్తున్నానన్న మహేశ్‌గౌడ్
- పరీక్షల వాయిదాపై పిటిషన్‌ను నేడు విచారించనున్న సుప్రీంకోర్టు



హైదరాబాద్: .. గ్రూప్%-%1 మెయిన్స్ పరీక్షల విషయంలో ఇరుపక్షాలు పట్టువీడని పరిస్థితి. పరీక్షలను వాయిదా వేయాల్సిందేనంటూ నిరుద్యోగులు, అభ్యర్థులు ఓ వైపు ఆందోళనలను కొనసాగిస్తుండగానే.. మరోవైపు పరీక్షల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేసేసింది. జీవో 29 కారణంగా రిజర్వుడ్ కేటగిరీల వారికి నష్టం జరుగుతుందని అభ్యర్థులు మొత్తుకుంటుంటే.. అలాంటిదేమీ లేదంటూ ప్రభుత్వం ముందుకెళుతోంది. ఎట్టి పరిస్థితుల్లో పరీక్షలు వాయిదా వేయాల్సిందేనంటూ ఆదివారం నిరుద్యోగులు, అభ్యర్థులు హైదరాబాద్‌లోని అశోక్‌నగర్ చౌరస్తాలో బైఠాయించినా..

- మిగతా 2వ పేజీలో




# నయా చాంప్ న్యూజిలాండ్

- తొలిసారి టీ20 ప్రపంచకప్ కైవసం
- ఫైనల్లో దక్షిణాఫ్రికాపై ఘన విజయం
- అమెలియా ఆల్‌రౌండ్ ప్రదర్శన

మిగతా 2వ పేజీలో

# సమీక్షలు పూర్తి.. నిర్ణయమే తరువాయి

- జీవో 317పై సీఎంకు తుది నివేదిక ఇచ్చిన మంత్రివర్గ ఉపసంఘం
- స్థానికత ఆధారంగా ఉద్యోగుల కేటాయింపుపై కీలక సూచనలు
- స్పౌజ్, మ్యూచువల్, అనారోగ్య సమస్యల కేటగిరీ దరఖాస్తులకు త్వరలో మోక్షం!




- మిగతా 2వ పేజీలో

# ఫోర్ బ్రదర్స్ కోసమే ఫ్యూచర్‌సిటీ

- సీఎం రేవంత్‌రెడ్డి కుటుంబంపై కేటీఆర్ ధ్వజం
- వారి 'రియల్'వ్యాపారం కోసమే ఈ ఎత్తుగడ
- ఫార్మా సిటీ రద్దు చేస్తే రైతుల భూములు తిరిగివ్వాలి

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆయన నలుగురు సోదరుల రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసమే ఫ్యూచర్ సిటీ నాటకం ఆడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రీన్ ఫార్మా ఏర్పాటు కోసం 14 వేల ఎకరాలు సేకరించిన విషయాన్ని గుర్తు చేశారు. ఫార్మా సిటీ రద్దు చేస్తామని చెప్పి అధికారంలోకి



## మూసీ' బాధితులకు గచ్చిబౌలిలో ఇళ్లు కట్టివ్వాలి

### కేసీఆర్ నిర్మించిన ఇళ్లలోకి పంపి.. రేవంత్ గొప్పలు చెప్పుకుంటారా?: హరీశ్‌రావు

గజ్వేల్: "మల్లన్నసాగర్ నిర్వాసితులకు కేసీఆర్ దేశంలోనే ఎక్కడా లేనట్టుగా సకల సౌకర్యాలతో ఆర్‌అండ్ కాలనీ నిర్మించి ఇచ్చారు. మేం చేసిన దాంట్లో పదో వంతైనా మూసీ నిర్వాసితులకు న్యాయం చేయగలరా? బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లలోకి నిర్వాసితులను పంపి, ఖర్చులకు రూ.25 వేలు ఇచ్చి తానేదో గొప్ప పనిచేసినట్లుగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించుకోవడం సిగ్గుచేటు"అని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ఆదివారం సాయంత్రం సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. మల్లన్నసాగర్ నిర్వాసితులకు పాత ఇళ్లు కోల్పోయినందుకు పరిహారం కింద రూ.694 కోట్లు అందజేశామని హరీశ్‌రావు చెప్పారు. అదేవిధంగా ఇంటి యజమానికి రూ.7.5 లక్షలు, పెళ్లికాని యువతీయువకులకు ఒక్కొక్కరికీ రూ.5 లక్షల చొప్పున ప్యాకేజీలు ఇచ్చామని.. ఇళ్లు కావాలన్న వారికి 250 గజాల స్థలంలో కొత్త ఇంటిని నిర్మించి ఇచ్చామని గుర్తు చేశారు. పునరావాస కాలనీల్లో దేశంలో ఎక్కడాలేని విధంగా విశాలమైన రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్, మంచినీరు, గుడి, బడి, అంగన్‌వాడీ, రేషన్‌షాపులు వంటి సౌకర్యాలను సమకూర్చామని చెప్పారు. వ్యవసాయ భూములకు కూడా పరిహారం ఇచ్చామని వివరించారు. వీటన్నింటితోపాటు ఖర్చుల కింద రూ.30 వేల నుంచి రూ.50 వేలు అందించామని వివరించారు. మల్లన్నసాగర్ నిర్వాసితులకు 2,270, కొండపోచమ్మసాగర్‌కు సంబంధించి 1,141 ఇళ్లు నిర్మించి ఇచ్చామని హరీశ్‌రావు వివరించారు. 2013 భూసేకరణ చట్టంలో చెప్పినదానికంటే మెరుగైన సహా య, పునరావాస కార్యక్రమాలను చేపట్టామన్నారు. రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే మల్లన్నసాగర్ నిర్వాసితుల తరహాలోనే మూసీ నిర్వాసితులకు గచ్చిబౌలిలోని 500 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఇళ్లు ని ర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# గ్రూప్-1 మెయిన్స్‌పై పట్టువీడని సర్కారు

గాంధీభవన్ ముట్టడికి ప్రయత్నించినా.. ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాలేదు. ఆందోళన చేస్తున్నవారిని పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకున్నారు. కనీసం అభ్యర్థులు ప్రెస్‌మీట్ పెట్టి తమ ఆవేదన చెప్పుకొనేందుకు కూడా అనుమతించలేదు.

**ప్రతిపక్షాల మద్దతుతో..**

ఆందోళన తెలుపుతున్న అభ్యర్థులు, నిరుద్యోగులకు ప్రతిపక్షాలు బాసటగా నిలిచాయి. గ్రూప్%-%1 పరీక్షలు వాయిదా వేస్తే ప్రభుత్వానికి వచ్చిన నష్టమేమిటని బీఆర్ఎస్, బీజేపీ నేతలు ప్రశ్నించారు. పరీక్షలు కూడా సక్రమంగా నిర్వహించలేని అసమర్థ ప్రభుత్వమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. ఎన్నికలకు ముందు అశోక్‌నగర్‌కు వచ్చిన రాహుల్‌గాంధీ నిరుద్యోగ యువతకు చెప్పిందేమిటి? కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఇప్పుడు చేస్తోందేమిటని నిలదీశారు. ఇక బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ కూడా ప్రభుత్వ తీరును తప్పుపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం భేషజాలకు పోవడం ఎందుకని, పరీక్షలను వాయిదా వేసి తప్పులను సరిదిద్దితే వచ్చిన నష్టమేంటని నిలదీశారు. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతుగా టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ స్పందించారు. మెయిన్స్‌కు అభ్యర్థుల ఎంపికలో ఏ ఒక్క వర్గానికీ నష్టం జరగలేదని, భవిష్యత్తులోనూ నష్టం జరగకుండా చూస్తానని టీపీసీసీ అధ్యక్షుడి హోదాలో భరోసా ఇస్తున్నానని ప్రకటించారు. ఇక నిరుద్యోగుల ఆందోళనలను పట్టించుకోకుండా తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) సోమవారం నుంచి గ్రూప్%-%1 మెయిన్స్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసింది. అభ్యర్థుల ఆందోళనల నేపథ్యంలో.. పరీక్షలు ప్రశాంతంగా కొనసాగేందుకంటూ పరీక్షా కేంద్రాల వద్ద పెద్ద ఎత్తున పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.



**నేడు సుప్రీంకోర్టులో విచారణ**

గ్రూప్%-%1 మెయిన్స్ పరీక్షలను వాయిదా వేయాలంటూ నిరుద్యోగులు, అభ్యర్థులు వేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు సోమవారం విచారణ జరపనుంది. అటు విద్యార్థుల ఆందోళన, ఇటు రాష్ట్ర ప్రభుత్వ పట్టుదల మధ్య.. కోర్టు ఎలాంటి ఆదేశాలు ఇస్తుందన్నది ఉత్కంఠగా మారింది.

# సమీక్షలు పూర్తి.. నిర్ణయమే తరువాయి

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: రాష్ట్రంలో నూతన జోనల్ విధానం మేరకు ఉద్యోగుల కేటాయింపులపై వచ్చిన వినతుల పరిష్కారానికి ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం పరిశీలన పూర్తయింది. వినతులపై పలుమార్లు సమీక్షలు నిర్వహించడంతో పాటు ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల నుంచి సూచనలు పరిగణనలోకి తీసుకుని రూపొందించిన నివేదికను ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డికి సమర్పించింది. రాష్ట్రంలో నూతన జోనల్ విధానం అమల్లోకి వచ్చిన తర్వాత రాష్ట్రపతి ఉత్తర్వులకు అనుగుణంగా ప్రభుత్వం ఉద్యోగుల కేటాయింపులు జరిపేందుకు జీవో 317ను తీసుకొచ్చింది. ఈ ఉత్తర్వుల ప్రకారం అన్ని ప్రభుత్వ శాఖలు ఉద్యోగుల కేటాయింపులు జరిపాయి. జిల్లా, జోనల్, మల్టీజోనల్ కేడర్లలోని ఉద్యోగులను జీవో 317 ప్రకారం కేటాయించారు. అయితే స్థానికతను పరిగణనలోకి తీసుకోకుండా ఇష్టానుసారంగా కేటాయింపులు జరపడంతో తీవ్రంగా నష్టపోయామనే భావనతో పెద్ద సంఖ్యలో ఉద్యోగులు న్యాయపోరాటానికి దిగారు. దీంతో గతేడాది అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో జీవో 317 బాధితుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చింది. తర్వాత అధికారంలోకి రావడంతో దీనిపై ప్రత్యేకంగా మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కమిటీలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీ ప్రభుత్వ శాఖలతో పలుమార్లు సమావేశమైంది. అదేవిధంగా ప్రత్యేక వెబ్‌పోర్టల్ ద్వారా ఉద్యోగుల నుంచి వినతులు స్వీకరించింది. వాటిని ఆయా శాఖలకు పంపడంతో పాటు, సమస్యాత్మకంగా లేని వాటిని పరిష్కరించడానికి చర్యలు చేపట్టింది. ప్రభుత్వ స్థాయిలో నిర్ణయాలు తీసుకోవాల్సినవి, కొన్ని ఇతర స్థాయిలోనివి మినహా మిగిలిన దరఖాస్తులను ఇప్పటికే పరిష్కరించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిశీలనకు సంబంధించి మంత్రివర్గ ఉపసంఘం రాష్ట్ర ప్రభుత్వానికి సలహాలు, సూచనలతో నివేదిక ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు వివిధ వర్గాల నుంచి సేకరించిన అభిప్రాయాలతో రూపొందించిన నివేదికను దామోదర రాజనర్సింహ, శ్రీధర్‌బాబు.. ముఖ్యమంత్రికి సమర్పించారు.

ముడు కేటగిరీల్లోని ఉద్యోగులకు సత్వర ఉపశమనం కల్పించాలని కమిటీ ప్రభుత్వానికి సూచించినట్లు తెలిసింది. స్పౌజ్, పరస్పరం (మ్యూచువల్), అనారోగ్య సమస్యల కేటగిరీలకు సంబంధించినవి దాదాపు 4 వేల వరకు దరఖాస్తులు ఉండగా.. వాటన్నింటినీ పరిష్కరించాలని సూచించినట్లు తెలిసింది. ఈ క్రమంలో వారం, పదిరోజుల్లో ఈ మూడు కేటగిరీల వారికి ఉపశమనం లభించనుంది. ఇక స్థానికత విషయంలో పలు అభ్యంతరాలు వచ్చాయి. అయితే కొత్త జిల్లాల నేపథ్యంలో జరిగిన మార్పులపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని, వారి స్థానికతను కూడా నిర్ధారించాలని సూచించినట్లు తెలిసింది. మిగిలిన కేటగిరీలకు సంబంధించి పలు సూచనలు కూడా చేసినట్లు సమాచారం. వెబ్‌పోర్టల్‌కు వచ్చిన దరఖాస్తులన్నీ సంబంధిత ప్రభుత్వ శాఖలకు అందగా.. వాటిని ఆయా శాఖల ఉన్నతాధికారులు ఇప్పటికే పరిశీలించి కేటగిరీల వారీగా విభజించారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయం ప్రకారం చర్యలు తీసుకోనున్నారు. కాగా ఈ నెల 26న జరిగే కేబినెట్ భేటీలో ప్రభుత్వం చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు విశ్వసనీయంగా తెలిసింది.

# నయా చాంప్ న్యూజిలాండ్




అక్టోబర్ 20, 2024..న్యూజిలాండ్ క్రికెట్ చరిత్రలో మరుపురాని రోజు. ఓవైపు పురుషుల జట్టు 36 ఏండ్ల సుదీర్ఘ విరామం తర్వాత భారత్‌లో భారత్‌పై టెస్టుల్లో చారిత్రక విజయం సాధిస్తే..మరోవైపు తామేం తక్కువ కాదన్నట్లు మహిళలు కొత్త చరిత్ర లిఖించారు. ఏండ్లుగా ఊరిస్తూ వస్తున్న టీ20 ప్రపంచకప్ టోర్నీని ఎట్టకేలకు ఒడిసిపట్టుకున్నారు. మెగాటోర్నీకి ముందు వరుస పరాజయాలతో కనీసం లీగ్ దశనైనా దాటుతుందా అన్న అంచనాలను తలక్రిందులు చేస్తూ పొట్టి ప్రపంచకప్‌లో నయా చాంపియన్‌గా నిలిచింది. ఆదివారం ఫైనల్లో నిరుటి రన్నరప్ దక్షిణాఫ్రికాను మట్టికరిపిస్తూ కివీస్ తొలిసారి ప్రపంచకప్ ట్రోఫీని ముద్దాడింది. అమెలియా కెర్ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో కివీస్ చారిత్రక విజయంలో కీలకమైంది.

దుబాయ్: న్యూజిలాండ్ మహిళల జట్టు కొత్త చరిత్ర లిఖించింది. కలగా మిగిలిన ఐసీసీ ట్రోఫీని ఎట్టకేలకు నెరవేర్చుకుంది. ఆదివారం జరిగిన టీ20 ప్రపంచకప్ ఫైనల్లో న్యూజిలాండ్ 32 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాపై ఘన విజయం సాధించింది. తొలుత న్యూజిలాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 158/5 స్కోరు చేసింది. అమెలియా కెర్(38 బంతుల్లో 43, 4ఫోర్లు), బ్రూక్ హాలిడే(38), సుజి బేట్స్ (32) రాణించారు. మాల్బా(2/31)రెండు వికెట్లు తీయగా, కాకా, ట్రైయాన్, డికెర్ల్ ఒక్కో వికెట్ పడగొట్టారు. ఆ తర్వాత లక్ష్యఛేదనకు దిగిన దక్షిణాఫ్రికా 20 ఓవర్లలో 126/9 స్కోరుకు పరిమితమైంది.అమెలియా కెర్ (3/24), రోసిమెరీ(3/25) మూడు వికెట్లతో సఫారీల పతనాన్ని శాసించారు. కెప్టెన్ లారా వోల్వార్ట్(33) మినహా అందరూ ఘోరంగా విఫలమయ్యారు. ఛేదనలో తొలుత దూకుడుగా ఆడిన దక్షిణాఫ్రికా..లారా నిష్క్రమణ తర్వాత వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయి మరోమారు తాము చోకర్స్ అని చేతల్లో చూపెట్టింది. అమెలియా కెర్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'తో పాటు 'ప్లేయర్ ఆఫ్ ద టోర్నీ' దక్కించుకుంది. 2009, 2010లో రన్నరప్‌గా నిలిచిన న్యూజిలాండ్ ఎట్టకేలకు 14 ఏండ్ల తర్వాత తమ చిరకాల కలను సాకారం చేసుకుంది.

**కెర్ ఆల్‌రౌండ్ షో:**

అంచనాలు లేకుండా బరిలోకి దిగి న్యూజిలాండ్ అద్భుతం చేసింది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన కివీస్..సమిష్టి ప్రదర్శనతో ఆకట్టుకుంది. 16 పరుగులకే జార్జియా(9) వికెట్ కోల్పోయిన కివీస్..బేట్స్, కెర్ బ్యాటింగ్‌తో గాడిలో పడింది. వీరిద్దరు సఫారీ బౌలింగ్ దాడిని సమర్థంగా నిలువరిస్తూ పరుగులు కొల్లగొట్టారు. రెండో వికెట్‌కు వీరిద్దరు కలిసి 37 పరుగులు జోడించారు. కెప్టెన్ డివైన్(6) నిరాశపరిచినా..బ్రూక్‌తో కలిసి కెర్ ఇన్నింగ్స్‌ను మళ్లీ చక్కదిద్దింది. సమయోచిత ఆటతీరుతో స్కోరుబోర్డుకు కీలక పరుగులు జతచేసింది. 14 పరుగుల తేడాతో వీరిద్దరు ఔటైనా కివీస్ పోరాడే స్కోరు అందుకుంది.

**సంక్షిప్త స్కోర్లు**

న్యూజిలాండ్: 20 ఓవర్లలో 158/5(కెర్ 43, బ్రూక్ 38, మాల్బా 2/31, డిక్లెర్క్ 1/17), దక్షిణాఫ్రికా: 20 ఓవర్లలో 126/9(వోల్వార్ట్ 33, బ్రిట్స్ 17, కెర్ 3/24, రోసిమెరీ 3/25)

# ఫోర్ బ్రదర్స్ కోసమే ఫ్యూచర్‌సిటీ

(మొదటి పేజీ తరువాయి)

వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫోర్త్‌సిటీ, ఫ్యూచర్ సిటీ అని చెప్పుకొని రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేసి దండుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో బొంగ్లూర్ సమీపంలో ఆదివారం నిర్వహించిన అలయ్‌బలయ్ (దసరా సమ్మేళనం) కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఫార్మా సిటీని రద్దు చేస్తే రైతుల నుంచి తీసుకున్న భూములు తిరిగివ్వాలని డిమాండ్ చేశారు. త్వరలోనే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో కలిసి ఫార్మాలో భూములు కోల్పోయిన 9 గ్రామాల్లో పర్యటించి రేవంత్‌రెడ్డి చేస్తున్న మోసాలను ప్రజలకు విడమరిచి చెబుతామన్నారు. పండుగలన్నీ కల తప్పాయి: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక బతుకమ్మ పండుగకు చీరలు లేవని, దసరా పండుగ కళ తప్పిందని, వినాయక చవితి కూడా పండుగలా లేదని కేటీఆర్ దుయ్యబట్టారు. ప్రభుత్వంలోకి రాక ముందు రేవంత్‌రెడ్డి మూడు పంటలకు రైతుబంధు ఇస్తానని చెప్పాడని, అయితే, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల మాత్రం ఖరీఫ్‌కు పైసలు లేవని చెప్పడం హాస్యాస్పదమన్నారు. బీఆర్ఎస్ అంటేనే భారత రైతు సమితి అని అభివర్ణించారు. చిట్టినాయుడు ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొట్టడంతోనే సరిపోయిందని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో మాజీ మంత్రి సబితారెడ్డి తదితరులు పాల్గొన్నారు. తెలంగాణలో 40 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేసినట్టు జాతీయ కాంగ్రెస్ పార్టీ ఎక్స్‌లో పెట్టిన పోస్టుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. రుణమాఫీ చేసినట్టు ఇచ్చిన ప్రకటనలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో రూపొందించిన చిత్రాన్ని వాడిన రీతిలోనే రుణమాఫీ జరిగిన రైతుల లెక్క విషయంలోనూ ముఖ్యమంత్రి ఏఐ టెక్నిక్ వాడారంటూ కౌంటర్ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ పేర్కొన్న 40 లక్షల మంది రైతులు అనే సంఖ్య ఏఐ (ఎనుముల ఇంటెలిజెన్స్)తో రేవంత్‌రెడ్డి రూపొందించిందేనని ఎద్దేవా చేశారు. మలేషియా తెలంగాణ అసోసియేషన్ ఏర్పాటై పదేళ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహించే దశాబ్ది ఉత్సవాలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఆ అసోసియేషన్ ఆహ్వానించింది. నవంబర్ 9వ తేదీన మలేషియాలోని కౌలాలంపూర్‌లో జరిగే ఈ ఉత్సవాలకు అక్కడి తెలంగాణవాసులు పెద్దఎత్తున హాజరవుతారని తెలిపింది. కేటీఆర్‌ను ఆయన నివాసంలో మలేషియా తెలంగాణ అసోసియేషన్ అధ్యక్షుడు తిరుపతి, మాజీఎమ్మెల్యే గాదరి కిషోర్ ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం కలిసింది.

# ఇదేమి రాజ్యం బాబూ?

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్‌ను కాపాడలేకపోతున్నారు. మహిళలు, బాలికలకు రక్షణ కూడా ఇవ్వలేకుపోతున్నారు. ఇదేమి రాజ్యం చంద్రబాబూ? రోజూ ఏదోచోట హత్యాచారాలు, హత్యలు, వేధింపులు సర్వసాధారణమైపోయాయి. బద్వేలులో కాలేజీ విద్యార్థినిపై పెట్రోలు పోసి నిప్పు అంటించి ప్రాణాలు తీసిన ఘటన అత్యంత హేయం, దుర్మార్గం. బాధిత కుటుంబానికి నా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నా. ఈ ఘటన వెనుక రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు వ్యవస్థల వైఫల్యం కూడా ఉంది. ఒక పాలకుడు ఉన్నాడంటే ప్రజలు ధైర్యంగా ఉండాల్సిందిపోయి నిరంతరం భయపడే స్థాయికి రాష్ట్రాన్ని తీసుకెళ్లారు. వైఎస్సార్‌సీపీ మీద కక్షకొద్దీ మా పథకాలను, కార్యక్రమాలను ఎత్తివేస్తూ రాష్ట్రం, ప్రజలమీద చంద్రబాబు కక్ష సాధిస్తున్నారు

ఇది అన్యాయం కాదా? వైఎస్సార్‌సీపీ హయాంలో మహిళలు, బాలికల భద్రతకు పూర్తి భరోసానిస్తూ తీసుకొచ్చిన విప్లవాత్మక 'దిశ' కార్యక్రమాన్ని ఉద్దేశపూర్వకంగా నీరుగార్చడం దీనికి నిదర్శనం కాదా? తద్వారా మహిళల భద్రతను ప్రశ్నార్థకం చేసిన మాట వాస్తవం కాదా? 'దిశ' యాప్‌లో ఎస్‌వోఎస్ బటన్ నొక్కినా, చేతిలో ఉన్న ఫోన్‌ను ఐదుసార్లు అటూ ఇటూ ఊపినా వెంటనే కమాండ్ కంట్రోల్ రూమ్‌కు, అక్కడ నుంచి దగ్గర్లో ఉన్న పోలీసులకు సమాచారం వెళ్తుంది. వెంటనే పోలీసులు వారికి ఫోన్ చేస్తారు. ఫోన్ ఎత్తకపోయినా లేదా ఆపదలో ఉన్నట్లు ఫోన్లో చెప్పినా ఘటనాస్థలానికి నిమిషాల్లో చేరుకుని రక్షణ కల్పించే పటిష్ట వ్యవస్థను మీరు (చంద్రబాబు) ఉద్దేశపూర్వకంగా నీరుగార్చలేదా? 'దిశ' ప్రారంభం నుంచి 31,607 మంది మహిళలు, బాలికలు రక్షణ పొందితే దాన్ని ఎందుకు దెబ్బతీశారు చంద్రబాబూ? 1.56 కోట్ల మంది డౌన్‌లోడ్ చేసుకుని భరోసా పొందుతున్న 'దిశ'పై రాజకీయ కక్ష ఎందుకు? దిశ కార్యక్రమాన్ని బలోపేతం చేయడానికి ప్రత్యేకంగా 13 పోక్సో కోర్టులు, 12 మహిళా కోర్టులు, ఫోరెన్సిక్ ల్యాబ్‌లు ఏర్పాటు చేశాం. ప్రత్యేకంగా ప్రతి జిల్లాలో పబ్లిక్ ప్రాసిక్యూటర్లను నియమించాం. 900 బైక్‌లు, 163 బొలేరో వాహనాలను 'దిశ' కార్యక్రమం కోసమే పోలీసులకు అందించి పెట్రోలింగ్‌ను పటిష్ట పరిచాం.

## ఇందిరమ్మ ఇళ్ల అర్హులను తేల్చనున్న యాప్

దానినే ఇందిరమ్మ ఇళ్ల పథకానికి వినియోగించనున్నారు. అసెంబ్లీ నియోజకవర్గానికి 3,500 ఇళ్లు చొప్పున మంజూరు చేసి రాష్ట్రవ్యాప్తంగా 4.16 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మొదటిదశలో నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. గతేడాది చివరలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తుల ఆధారంగా ఇప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులను గుర్తించే కార్యక్రమం చేపట్టబోతున్నారు. దీనికి సంబంధించి దసరా ముందు రోజు ఇందిరమ్మ కమిటీ మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేసింది. గ్రామ, పట్టణ స్థాయి కమిటీలను త్వరలో ఏర్పాటు చేయనున్నారు. ఈ కమిటీ సభ్యులు ఇందిరమ్మ పథకానికి అర్హులను తేల్చటంలో కీలకంగా వ్యవహరించాల్సి ఉంది. ఇందులో ఈ కమిటీ సభ్యుల కంటే.. ఓ యాప్ మరింత క్రియాశీలంగా వ్యవహరించబోతోంది.

## ఏఐపిఎస్ఓ వికారాబాద్ జిల్లా కార్యదర్శులుగా సామ సంజీవరెడ్డి,గుండాల శ్రీనివాస్ రెడ్డి...!!

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం వికారాబాద్ జిల్లా కార్యదర్శిలుగా సామ సంజీవరెడ్డి ,గుండాల శ్రీనివాస్ రెడ్డిలు నియామకం కావడం జరిగింది.ఈ సందర్భంగా వారిని నవాబ్ పేట్ మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య, బీబ్లాక్ అధ్యక్షులు పోలీస్ మధుసూదన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి,ఉప అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి శాలువాతో సత్కరించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన పెద్దలకు ధన్యవాదములు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జూలకంటి శ్రీధర్, కర్ణం రఘు,గణపురం ప్రసాద్, ఎం.రామకృష్ణ,బస్వ రెడ్డి,మల్లేశం ,నర్సింలు ,జనార్ధన్ రెడ్డి,గోపాల్ రెడ్డి,మాణిక్ రెడ్డి, యండి అమీర్ ఖాన్, మిరాజ్, రషీద్, తదితరులు పాల్గొన్నారు.



## అధికారుల నిర్లక్ష్యం.. వాహనదారులకు ప్రాణసంకటం...!!

▸▸ మూల మలుపులో రోడ్డు పక్కన ప్రమాదకరంగా మారిన పిచ్చి మొక్కలు...!!

▸▸ ప్రమాదం జరిగితే కానీ స్పందించారా..? అంటున్నా వాహనదారులు..!!

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** పంచాయతీ కార్యదర్శిని,రోడ్లు భవనాల శాఖ అధికారుల నిర్లక్ష్యం ప్రజలకు ప్రాణసంకటంగా మారింది.వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం గొల్లగూడ గ్రామ ప్రధాన రహదారిలో రోడ్డు ఇరువైపులా పిచ్చి మొక్కలు దర్శనమిస్తున్నాయి .వాహనచోదకులకు రోడ్ల మలుపులు గుర్తించక ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ పిచ్చి మొక్కలు తొలగించాల్సిన పంచాయతీ శాఖ, రోడ్లు భవనాల శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో రోడ్లపై ప్రయాణించే వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.అసలే వర్షాకలు ఏడప దడప పడడంతో రోడ్లకు ఇరువైపులా పిచ్చి (గడ్డి)మొక్కలుభారీగా పెరిగింది. వీటికి తోడు మూలమాపులు ఉండడంతో ఎదురెదురుగా వస్తున్న వాహనాలు కనిపించక ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉందని వాహనదారులు వాపోతున్నారు.ఒకవైపు పిచ్చి మొక్కలు, మూలమలుపు మరోవైపు గుంతలు పడ్డ రోడ్లు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ఈ సంవత్సరం పిచ్చి మొక్కలను తొలగించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని వాహన చోదకులు, పాదచారులు ఆరోపిస్తున్నారు.రోడ్లు మరమ్మతులు చేయకపోవడంతో వాహనచోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు.ప్రమాదం జరిగే వరకు చూడకుండా ముందస్తు చర్యల్లో భాగంగా సంబంధిత శాఖ అధికారులు స్పందించి ప్రమాదకరంగా మారిన పిచ్చి మొక్కలను, రోడ్డు గుంతలను మరమ్మత్తులు చేయించాలని వాహనదారులు,పాదచారులు కోరుతున్నారు.



## తెలంగాణ ఉద్యమకారుల సంఘం పాదయాత్రకు మద్దతు తెలిపిన టీఆర్ఆర్ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు మరిపల్లి నారాయణ

▸▸ ఉద్యమకారులకు తక్షణమే 250 గజాల స్థలం కేటాయించాలి ? పెద్దింటి రాజు ▸▸ ఉద్యమకారులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలి?మతులపురం శేఖర్

**అదిలాబాద్, అక్టోబర్ 20(క్రైమ్ మిర్రర్):** అదిలాబాద్ పట్టణం కొమరం భీం చౌరస్తాలో ఉన్న అమరవీరుల స్థూపం నుంచి హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ వరకు పాదయాత్ర చేస్తున్న తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాసర్ల శ్రీశైలం అధ్వర్యంలో కొనసాగుతున్న పాదయాత్ర ముఖ్యమైన డిమాండ్ లైనా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలకంగా పనిచేసిన ఉద్యమకారులను గుర్తించి 250 గజాల స్థలం కేటాయించాలి, పెన్షన్ సౌకర్యం కల్పించాలి, ఇతరత్రా సదుపాయాలు కల్పించాలని ఏవిదంగా నైతే జార?ండ్ రాష్ట్ర ఏర్పడిన తరువాత ఉద్యమకారుల కోసం కమీషన్ ను ఏర్పాటు చేసి అనేక సౌకర్యాలు కల్పించినట్లు తెలంగాణ ఉద్యమకారులకు కూడా కల్పించాలని కోరుతూ పాదయాత్ర ప్రారంభించిన నేపథ్యంలో ఆదివారం జగిత్యాల జిల్లా కేంద్రానికి చేరుకున్న సందర్భంగా తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా గౌరవ అధ్యక్షులు కేతూరి శివన్న ఇచ్చిన సమాచారం మేరకు తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర యూత్ సంయుక్త కార్యదర్శి పెద్దింటి రాజు, జిల్లా అధ్యక్షులు మరిపల్లి నారాయణ, మండల యూత్ అధ్యక్షులు మతులపురం శేఖర్ మద్దతు తెలియజేస్తూ తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాసర్ల శ్రీశైలం,పండుగల సాయన్న సామాజిక సేవా సంస్థ అధ్యక్షులు కృష్ణ కు శాలువాతో



సన్మానించడం జరిగింది. పాదయాత్రలో పాల్గొన్న వారిలో సీనియర్ ఉద్యమకారులు ఇస్లామొద్దీన్, జగిత్యాల జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు గంగాధర్,మహబూబ్నగర్ కళాకారుల సంఘం అధ్యక్షులు బాల్ చందర్, నరేష్, శ్రీనివాస్, వెంకటయ్య, రాములు, అశోక్ తదితరులు హాజరయ్యారు.

## ఎద్దు ఏడ్చినా ఏవుసం..రైతు ఏడ్చినా రాజ్యం బాగుపడదు...!!

▸▸ నవాబ్ పేటలో బీఆర్ఎస్ రైతు భరోసా పై నిరసన...!! ▸▸ రైతు భరోసా ఇచ్చే వరకు కాంగ్రెస్‌ను వదిలేది లేదు...!!

▸▸ మండల గౌరవ అధ్యక్షులు పట్లోళ్ల భరత్ రెడ్డి,మండలాధ్యక్షులు దయాకర్ రెడ్డి...!!

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** ఎద్దు ఏడ్చినా ఏవుసం,రైతు ఏడ్చినా రాజ్యం బాగుపడదని..అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని విధాలుగా రైతును ఏడిపిస్తున్న కాంగ్రెస్ కు ఉసురు తప్పదని,వానాకాలం రైతు భరోసాను ఎగగొట్టటం రాష్ట్ర రైతాంగాన్ని మోసం చేయటమేనని నవాబ్ పేట్ మండల గౌరవ అధ్యక్షులు పట్లోళ్ల భరత్ రెడ్డి,మండలాధ్యక్షులు దయాకర్ రెడ్డిలు ఘాటు వ్యాఖ్యలు చేశారు.ఆదివారం వికారాబాద్ జిల్లా నవాబుపేట మండల కేంద్రంలో రైతులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి రైతు భరోసా ఇవ్వలేమని సాక్షాత్తు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యలను నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ రైతు ధర్నా కార్యక్రమాన్ని ప్రధాన చౌరస్తా వద్ద నిర్వహించారు.ఈ సందర్భంగా మండల గౌరవ అధ్యక్షులు పట్లోళ్ల భరత్ రెడ్డి,మండలాధ్యక్షులు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందరికీ రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు 40శాతం మాత్రమే రుణమాఫీ చేసి రైతులను మెసం చేస్తుందన్నారు.ఎన్నికల సమయంలో ఒక మాట, ఎన్నికలు అయ్యాక మరో మాటతో ఓడ దాటే వరకు ఓడ మల్లన్న, ఓడ దాటినా తర్వాత బోడ మల్లన్న అన్న చందంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు.కేసీఆర్ పాలనలో రైతుల ముఖాల్లో అనందం నిండితే రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో రైతులకు కన్నీరు మిగిలిందన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతుబంధుకు రాం రాం చెబుతుందని ఎన్నికలకు ముందే కేసీఆర్ చెప్పిన మాటలను రేవంత్‌రెడ్డి సర్కార్ అక్షరాల నిజం చేసిందని తెలిపారు. వానాకాలం రైతు భరోసాను ఎగ్గొట్టి రైతుల నోట్లో రేవంత్ రెడ్డి మట్టి కొట్టాడని మండిపడ్డారు. వానాకాలం రైతు భరోసా ఎట్టిపరిస్థితుల్లోనూ



ఇవ్వాల్సిందేనని..లేదంటే కాంగ్రెస్ నాయకులను ఎక్కడికక్కడ ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్స్ గణపురం శాంతకుమార్,వడ్ల పురుషోత్తం చారి,ప్రధాన కార్యదర్శి పోలీస్ మహేశ్వర్ రెడ్డి,కార్యదర్శులు మహేష్, విష్ణు కుమార్,అమరేందర్ రెడ్డి, ప్రచార కార్యదర్శి నరేందర్ రెడ్డి,ఎస్సి సెల్ అధ్యక్షులు కావాలి రాజు,ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్,యువజన విభాగ అధ్యక్షులు సంతోష్ రెడ్డి,మైనార్టీ విభాగం అధ్యక్షులు మొహమ్మద్ ఖాదర్, సోషల్ మీడియా అధ్యక్షులు తలారి శేఖర్,ప్రధాన కార్యదర్శి కుమార్, కన్వీనర్ వినోద్ కుమార్, విద్యార్థి విభాగం అధ్యక్షులు అనిల్ కుమార్,ప్రధాన కార్యదర్శి ఇబ్రహీం,రైతులు మాణిక్యరెడ్డి, ప్రకాష్, మల్లేశం,మాణిక్య రెడ్డి,లోకేష్,తదితరులు పాల్గొన్నారు.

# బోర్పాట్ల ఎపిటోరియా కబ్జాలపై “మౌనం” ఎందుకు

▸▸ హైడ్రా పేరుతో పేద మధ్య తరగతి ప్రజల ఇండ్లు కూల్చిన ప్రభుత్వం ▸▸ సంపన్నులు పరిశ్రమలు పెట్టి ప్రభుత్వ భూములు కబ్జాలు చేస్తే మాత్రం గప్.. చుప్..

▸▸ ఎత్తి పోతల పథకం పైపు లైన్ పై పరిశ్రమ నిర్మిస్తే సైలెంట్ అయిన అధికారులు ▸▸ ఇటీవల ఎపిటోరియా కేమికల్ లీక్ అయి చేరువు లోని చేపలు మృత్యువాత

▸▸ పరిశ్రమ ముందు ముందు గ్రామస్తులు ఆందోళన చేసినా పట్టించు కోని వైనం ▸▸ ప్రభుత్వ పాఠాశాల పిల్లల ప్రాణాలు రిస్కులో పెట్టిన ఎపిటోరియా యాజమాన్యం

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 20 :** చట్టాలు కొందరికే చుట్టాలు అన్న చందంగా ఉంది బోర్పాట్ల ఎపిటోరియా పరిశ్రమ తీరు చూస్తే. గత నెలలో సంగారెడ్డి జిల్లాలోని అమీన్పూర్ మండలం కిష్టారెడ్డి పేట గ్రామంలో ప్రభుత్వ భూముల్లో ఇండ్లు కట్టారని ఏకంగా 25 ఇండ్లు నిర్దాక్షణంగా బుల్డోజరు పెట్టి మరి కూల్చేశారు. మరి కాలుష్యంతొ బోర్పాట్ల గ్రామాన్నే కబలించే విదంగా చేస్తున్నా ఎపిటోరియా పరిశ్రమను మాత్రం అధికారులు దగ్గరుండి కాపాడుతున్నారేమోననే పలు అనుమానాలు రేకెస్తున్నారు గ్రామస్తులు. అవుననె అనిపిస్తుంది అధికారుల తీరు చూస్తే. ఎందు చేతనంటే ఎపిటోరియా పరిశ్రమ యాజమాన్యం ప్రభుత్వ భూమి , కుంటలను శిఖం భూములను కబ్జా చేసి పరిశ్రమ కొత్త బ్రాంచిలను ఏర్పాటు చేస్తున్నారు. ఫుట్ పాత్ మరియు పార్కింగ్ లాట్ ను ఏర్పాటు చేశారని పలు విమర్శలు వచ్చాయి. దీన్ని బలపరుస్తూ మండల అధికారులు సైతం సర్వేలు చేసి గుర్తించినట్టు విశ్వసనీయ సమాచారం. కాని ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోక పోవడంతొ అధికారుల తీరుపై పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి. సర్వేలు చేసిన ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతొ చట్టాలు పేదవారిని అణచి వేయడానికె కాని సంపన్నులకు కాదని ఈ సంఘటనలు ఋజువు చేస్తున్నాయి. అధికారులు మాత్రం తూతూ మంత్రంగా సర్వేలు చేసి బంతిని పై అధికారుల కోర్టులోకి నెట్టేసి గప్ చుప్ గా ఉన్నారు. ఈ పరిశ్రమలో జరిగిన కబ్జా గురించి ఇటీవల డిఎల్పీఓ కూడా వచ్చి పర్యవేక్షించడం విశేషం. గత వారంలో ఈ పరిశ్రమ వదిలిన కెమికల్ వ్యర్థాల వల్ల బోర్పాట్ల చెరువులో చేపలు కూడా చనిపోయాయని గ్రామస్తులు పరిశ్రమ ముందు ఆందోళనలు కూడా చేశారు. ఇంత జరుగుతున్నా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఎపిటోరియా కబ్జాలపై ప్రభుత్వ అధికారులు, ప్రభుత్వ పెద్దలు ఎందుకు మౌనం పాటిస్తున్నారొ ఎవరికి అర్థం కావడం లేదు. ఎత్తిపోతల పథకం పైపు లైన్ పై పరిశ్రమ నిర్మిస్తే, సైలెంట్ అయిన అధికారులు దీని పై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఎత్తి పోతల పైపు లైన్ పై పరిశ్రమ నిర్మిస్తే భవిష్యత్తు లొ పరిశ్రమకు చెందిన రసాయనాలు లీక్ అయి చెరువుల్లో కలుస్తే చెరువు నీటి కాలుష్యం అయి జన జీవన విధానానికి, జీవరాసులకి ఎంత పెద్ద ప్రమాదం పొంచి ఉందొ చెప్పనక్కర్లేదు. ఎత్తిపోతల పైప్ లైన్ ద్వారా ఇప్పటి వరకు రెండు చెరువులకు నీటిని







అందిస్తున్నారు. ఈ పథకం విజయవంతం అయితే చుట్టుపక్కల గ్రామలలోని చెరువులు కూడా నింపే ఆలోచన ప్రభుత్వానిది అని తెలిసింది. కాని ఈ ఎపిటోరియా పరిశ్రమ వల్ల పూర్తిగా ఎత్తిపోతల పథకం విజయవంతం అవడానికి అడ్డంకిగా మారిందని కొంత మంది రైతులు ఆందోళన చెందుతున్నారు. దానికి తోడు ప్రభుత్వ పాఠాశాల ప్రహరి గోడకు అనుకోని ఎపిటోరియా కొత్త బ్రాంచి ఏర్పాటు చేస్తున్నారు. దీనివల్ల కూడా చిన్నారుల జీవితాల్లో చీకటి రోజులు వస్తాయోమో నని విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ఒక వేల ఎపిటోరియా కొత్త బ్రాంచి ప్రొడక్షన్ ప్రారంబిస్తే ప్రభుత్వ పాఠాశాల అక్కడ నడపడం శ్రేయస్కారం కాదని పలువురు విద్యావంతులు, స్థానికులు, సామాజిక స్పృహ ఉన్న వ్యక్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఎపిటోరియా పరిశ్రమ వల్ల మొత్తం బోర్పాట్ల గ్రామంలోని ప్రజలు, విద్యార్థులు, రైతులు, జన జీవన రాసుల మనుగడకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. ప్రభుత్వ పెద్దలు ఆలోచించి ఇప్పటి కైనా ఎపిటోరియా పరిశ్రమ వల్ల బోర్పాట్ల గ్రామాన్ని రక్షించాలని, ప్రభుత్వ పాఠాశాలను చిన్నారుల భవిష్యత్తును కాపాడాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రభుత్వానికి ఒక కార్పొరేట్ పరిశ్రమ ముఖ్యమా లేదా వేలాది మంది జన జీవన విధానం ముఖ్యమో తేల్చుకోవాల్సిన అవసరం ఉన్నది.




**హత్నూర మండల ఎంపిడిఓ, ఏపీఓ వివరణ :**

బోర్పాట్ల గ్రామంలో ఎపిటోరియా కబ్జాల గురించి ఎంపిడిఓ శంకర్ ని క్రైమ్ మిర్రర్ వివరణ కోరింది. ఆ పరిశ్రమ సర్వే ఎంపిఓ చేశాడని తనకు ఆ వివరాలు తెలువవని సమాధానం ఇచ్చారు. మండల ప్రజా పరిష్యత్ అదికారిగా ఉన్న ఎంపిడిఓ మండలంలో జరుగుతున్న కబ్జాల గురించి తెలువదు అనడంలో అంతర్యమేమిటో ఆయనకే తెలువాలే. ఇక ఎంపిఓ యూసుబ్ ని క్రైమ్ మిర్రర్ సంప్రదించగా సర్వే వివరాలు పై అధికారులకు పంపించానని తనకు ఎలాంటి ఉత్తర్వులు రాలేదని చెప్పారు. అంటె ఇద్దరు మండల అధికారులు వివరణ వేరువేరుగా ఉండటం గమనార్హం.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
4
సోమవారం
21-10-2024

# వ్యవసాయ పథకాల అమలుకు ప్రాధాన్యత ఇవ్వండి

- మంత్రి సీతక్క చొరవతో అభివృద్ధి పథంలో ములుగు జిల్లా..
- తెలంగాణ పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ కి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ మెంబర్ సాంబశివరెడ్డి

**క్రైమ్ మిర్రర్, ములుగు(ప్రతినిధి):** రాష్ట్రంలో వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ రంగ పథకాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ ను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ కమిటీ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి కోరారు. ఆదివారం హైదరాబాద్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రాన్ని అందించిన అనంతరం సాంబశివరెడ్డి మాట్లాడుతూ.. మంత్రి సీతక్క సహకారంతో పూర్వ వరంగల్ జిల్లా అభివృద్ధి పథంలో పయనిస్తుందని వ్యవసాయ మరియు సాగునీటి పథకాలకు నిధులు మంజూరు చేయించేందుకు మంత్రి సీతక్క ఎనలేని కృషి చేస్తున్నారని తెలిపారు. వ్యవసాయ మరియు అనుబంధ రంగాలకు ప్రభుత్వం మరింత ప్రోత్సాహాన్ని అందిస్తే రైతాంగానికి ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, భూపాలపల్లి, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాలలో వాణిజ్య పంటగా మిర్చిని సాగు చేస్తున్నారని మిర్చి రైతుల సమస్యలను పరిష్కరించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో పథకాల అమలను వేగవంతం చేసేలా చొరవ చూపాలని కోరారు. అనంతరం సానుకూలంగా స్పందించిన పిసిసి



అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. సమస్యను ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వెంగళ బుచ్చిరెడ్డి, అకినేపల్లి మల్లారం, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు షేక్ మోయునుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల కడుపు కొట్టిన రేవంత్ సర్కార్

- వర్షాకాలం రైతు భరోసా ఎగగొట్టడం అంటే రాష్ట్ర రైతాంగాన్ని మోసం చేయడమే..
- వెంకటాపూర్ బారాస మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి

**క్రైమ్ మిర్రర్, వెంకటాపూర్(రామప్ప):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ రైతుబంధు ఇస్తామని చెప్పి, వర్షకాల రైతు భరోసా ఎగ్గొట్టిన తీరును నిరసిస్తూ బారాసా పార్టీ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి ఆద్వర్యంలో మండల కేంద్రంలోని తాళ్లపాడు సెంటర్ వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వానాకాలం పంట సీజన్ కు రైతుబంధును పూర్తిగా ప్రభుత్వం ఎగ్గొట్టి లక్షలాది మంది రైతుల నోట్లో మట్టి కొట్టిందని, రేపు మాపు అంటూ నెట్టుకొస్తున్నప్పుడే ఈ ప్రభుత్వం మీద అనుమానం కలిగిందని అన్నారు. ఇప్పుడు స్వయంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతులెత్తిస్తున్నట్లు ప్రకటించారని, మీ చేతగాని తనంతో రైతన్నలను మోసం చేస్తామంటే ఊరికినేది లేదని హెచ్చరించారు. వెంటనే రైతుల ఖాతాల్లో రైతు భరోసా వేయాలని డిమాండ్ చేశారు. ఎకరానికి రూ. 15వేలు రైతు భరోసా ఇచ్చేవరకు బారాస పార్టీ తరపున పోరాటం చేస్తామని తెలిపారు. పెన్షన్ లో నెలకు రూ. 4వేలు, వికలాంగులకు రూ. 6వేలు, కళ్యాణ లక్ష్మి రూ. 1లక్ష తులం బంగారం, నిరుద్యోగ భృతి, రైతులు పండించిన పంటకు బోనస్ ఇస్తామని చెప్పి ఇవ్వలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు మాజీ గ్రంధాలయ చైర్మన్ గోవింద నాయక్, మాజీ జెడ్పిటిసి గై రుద్రమదేవి అశోక్, వెంకటాపూర్ పిఎసిఎస్ చైర్మన్ కాసర్ల కుమార్, వెంకటాపూర్ పట్టణ అధ్యక్షులు నర్ర భద్రయ్య, కో ఆప్షన్ మాజీ సభ్యులు



జహీర్ భాష మహమ్మద్, మాజీ సర్పంచులు మేడబోయిన అశోక్, గట్టు కుమారస్వామి, సాద యాదగిరి, మాజీ ఎంపిటిసిలు దగ్గు ప్రభాకర్ రావు, మాజీ ఉపసర్పంచ్ సాదు రాజు, బొంతల రాజు, సీనియర్ నాయకులు చంటి భద్రయ్య, భాషవేణి పోచన్న, కుతుబుద్దీన్, రాజ్ కుమార్ ఎల్లారెడ్డిపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు రవి, సోషల్ మీడియా వారియర్స్ దేవేందర్, మండల మైనారిటీ అధ్యక్షులు అస్లాం పాషా, అధికార ప్రతినిధి రాజ్ కుమార్, జాగృతి నాయకులు అంతటి రాము, రైతులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రామప్పను సందర్శించిన అమెరికా దేశస్తుడు

**క్రైమ్ మిర్రర్, వెంకటాపూర్(రామప్ప):** మండలంలోని ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని ఆదివారం భక్తులు పోటెత్తారు. అమెరికా దేశానికి చెందిన డేవిడ్ మరియు దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం టూరిజం గైడ్ తాడబోయిన వెంకటేష్ భక్తులకు రామప్ప యొక్క చరిత్ర, కట్టడం, శిల్పాకళా నైపుణ్యం గురించి వివరించారు. రామప్ప ఆలయం, శిల్పాలు చాలా అద్భుతంగా ఉందని, ఇక్కడి వాతావరణం చాలా ఆహ్లాదకరంగా ఉందని వారు అన్నారు.

## ధర్మజాగరణ సమితి ఆధ్వర్యంలో బాదం ప్రవీణ్ కు సన్మానం



**క్రైమ్ మిర్రర్, ములుగు(రామప్ప):** ములుగు జిల్లా ధర్మజాగరణ సమితి అధ్యక్షులు గంద్రకోట కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో గూడెప్పాడ్ లోని ఎన్ ఎస్ ఆర్ హెూటల్ లో ఆదివారం ఇటీవలే నూతనంగా ఎన్నికైన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ ను ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్బంగా బాదం ప్రవీణ్ మాట్లాడుతూ.. సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం ములుగు లో శ్రమించే ధర్మజాగరణ సమితి అధ్యక్షులు కుమార్ తో పాటు సభ్యులు సన్మానం చేయటం సంతోషంగా ఉందని అన్నారు. అలాగే తనపై నమ్మకంతో జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా అవకాశం కల్పించిన నాతోటి రైస్ మిల్లర్స్ కి సైతం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మ జాగరణ సమితి సభ్యులు డాక్టర్ సుతారి సతీష్ కుమార్, వాంకుడోత్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పద్మశాలి దసరా మేళా

**ఎల్బీనగర్, క్రైమ్ మిర్రర్ :** పద్మశాలి సంఘం ఎల్బీనగర్ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో వనస్థలిపురం హరిణ వనస్థలిలో ఆదివారం పద్మశాలి దసరా మేళా-2024 కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్, ఎమ్మెల్సీ ఎల్.రమణ, మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, పీసీసీ కార్యదర్శి దేప భాస్కర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశాలీలు ఏకతాటిపైకి వచ్చి తమ హక్కుల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మహిళల ఆటాపాట అందరినీ ఆకట్టుకుంది. అంతకుముందు అతిథులను నిర్వాహకులు జ్ఞాపికలతో, శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి మధుసూదన్ రావు, ఎల్బీనగర్ పద్మశాలి సంఘం అధ్యక్షులు పున్న గణేష్ నేత, దసరా మేళా ప్రతినిధులు, అధిక సంఖ్యలో పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.





# రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**క్రైమ్ మిర్రర్,మంగపేట:** రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాల రైతు భరోసా ఎకరానికి రూ:15వేల రూపాయలు ఇస్తామని చెప్పి ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మి నారాయణ ఆరోపించారు.కాంగ్రెస్ రైతు భరోసా ఎగవేతపై బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని గంపోనిగూడెం ప్రధాన రహదారి పై పార్టీ నాయకులు, కార్యకర్తలు రోడ్డు పై బైఠాయించి నినాదాలు చేశారు.అనంతరం మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీల హామీలను ఇచ్చి ఏ ఒక్కటీ నెరవేర్చకుండా రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందని అన్నారు.రైతే రాజు అని ఇప్పుడు ఆ నిదానాన్ని మరిచిన కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇవ్వవలసిన వర్షాకాల రైతు భరోసా ఎగ్గొట్టి రైతులను మోసం చేశారని అన్నారు.పెన్షన్ నెలకు 4వేలు, వికలాంగులకు 6వేలు,కల్యాణ లక్ష్మి లక్ష రూపాయలు, తులం బంగారం,నిరుద్యోగ భృతి,రైతులు పండించిన పంటలకు 500 బోనస్ ఇస్తామని చెప్పి ఇవ్వలేదని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ తోట రమేష్,మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, జిల్లా నాయకులు తాటి కృష్ణ,మల్లూర్ దేవస్థాన చైర్మన్ నూతిలకంటి ముకుంధం, పిఏసిఎస్ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కోరం సంతోష్,మాజీ



మేడారం ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ చిలకమర్రి రాజేందర్,మండల నాయకులు, చిట్టీమల్ల సమ్మయ్య, గాదె శ్రీనివాస్ చారి, చల్లగురుగుల తిరుపతి ,బుట్టో,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు తోలెం నర్సింహరావు, పిఏసిఎస్ డైరెక్టర్ అచ్చ సత్యనారాయణ ,మాజీ మహిళ అధ్యక్షురాలు కాటూరి సుగుణ మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి,యూత్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తక్షణమే రైతు బంధు ఇవ్వాలి

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలలో భాగంగా వానాకాలం,యాసంగి సీజన్ల రైతు భరోసాను వెంటనే విడుదల చేసి రైతులను ఆదుకోవాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం మండల కేంద్రంలో దంతాలపల్లి సూర్యాపేట ప్రధాన రహదారిపై ఆ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నిర్వహించిన ధర్నాలో పాల్గొని మాట్లాడుతూ.. అమలుకు సాధ్యం కానీ మోసపూరితమైన హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందని గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన రైతుబంధు కార్యక్రమానికి బదులు రైతు భరోసా అని పేరు మార్చి కమిటీలు,సబ్ కమిటీలతో కాలయాపన చేయడం సరికాదని పెండింగ్ లో ఉన్న వానాకాలం ప్రస్తుత యాసంగి కాల రైతు పెట్టుబడి సహాయాన్ని వెంటనే విడుదల చేయాలని కోరారు.లేని పక్షంలో రైతుల పక్షాన రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు చూడి లింగారెడ్డి,బత్తుల విద్యాసాగర్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బత్తుల విజయ్ కుమార్,బిఆర్ఎస్ మండల నాయకులు గార్దుల లింగరాజు,మాజీ వైస్ ఎంపీపీ జక్కి పరమేష్,బత్తుల సాయిలు గౌడ్,నాగు నాయక్,బయ్య సంపత్,కొనతం కృష్ణారెడ్డి, మిర్యాల ప్రవీణ్,పంతం యాకయ్య,మూరగుండ్ల సైదులు. తదితరులు పాల్గొన్నారు.



## శిల్పారామం లో అలరించిన వారంతపు సంస్కృతి కార్యక్రమాలు...



**మాదాపూర్ క్రైమ్ మిర్రర్:** మాదాపూర్ లో నీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం ఐ ఐ ఐ టి విద్యార్థులు డాక్టర్ టి కె సరోజ ఆధ్వర్యం లో సంగీత కచేరి నిర్వహించారు. సుస్వర, మధురిమా, అనుష్క, ప్రియాంష్, ఉదయ్ కుమార్ రాణాప్రతాప్, సోహం, వైష్ణవి మొదలైన వారు పాల్గొన్నారు. తరువాత శ్రీమతి కల్వచర్ల విజయలక్ష్మి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన అలరించింది. గణేశా పంచరత్న వినాయక కౌతం, దశావతార శబ్దం, బ్రహ్మాంజలి, హిమగిరి తనయే , సిరుతానవ్వులవాడు సినక్క, శ్రీ దేవి నవరాత్రులు అంశాలను ప్రదర్శించారు. టీవీ ఆక్టర్ జె ఎల్ శ్రీనివాసులు, స్వాతి మీనన్ విచ్చేసి కళాకారులూ అభినందించారు.

క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
సోమవారం 21-10-2024


# రైతు భరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం పై నిరసన తెలిపిన బిఆర్ఎస్,,!

క్రైమ్ మిర్రర్:కొందుర్గు :-రైతులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి రైతు భరోసా ఇవ్వలేమని సాక్షాత్తు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యలను నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ఈరోజు కొందుర్గ్ మండల కేంద్రంలోని చౌరస్తాలో బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యములో కాంగ్రెస్ ప్రభుత్వ పై పెద్ద ఎత్తున నిరసన తెలిపారు మండల నాయకులు, కాంగ్రెస్ ప్రభుత్వం మీద ప్రజలకి నమ్మకం పోయింది అని నమ్మి ఓటేస్తే నట్టేట ముంచారు అని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, మండల నాయకులు వైస్ ఎంపిపి రాజెశ్ పటేల్ ,మండల అద్యక్షుడు శ్రీదర్ రెడ్డి ,ఏదిర రామకృష్ణ మాట్లడుతూ రైతు బందు ఇవ్వలేని అసమర్థ పాలన ,రైతులకు వానాకాలం రైతు బందు ఇవ్వలేమని చెప్పడం సిగ్గు చేటు ,రైతులకు మోసం చేసిన ప్రబుత్వం బాగుపడ్డట్లు చరిత్రలో లెదు .420 హామిలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వనికి తెలంగాణ ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టె రొజులు తొందర్లోనే ఉంటాయని తెలియజేశారు .నిరసన కార్యక్రమంలో కొందుర్గ్ మాజీ వైస్ ఎంపీపీ రాజెశ్ పటేల్ ,కొందుర్గ్ మండల అద్యక్షుడు శ్రీదర్ రెడ్డి ,కొందుర్గ్ జడ్పీటిసీ తనయుడు రామకృష్ణ ,మాజి ఎంపిటీసీ గొపాల్ ,మాజి సర్పంచులు



భీమయ్య,కుమ్మరి బలరాజ్ ,గొపాల్, తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు విజయ్, సినియర్ నాయకులు కలాం,యువజన విభాగం అద్యక్సుడు శ్రీకంత్,బీసీ అద్యక్సుడు బలరాజ్, సొషల్ మీడియా అధ్యక్షుడు సచిన్ , మాజి ఉప సర్పంచులు,వివిద గ్రామల నాయకులు ,పెద్దలు ,యువకులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

▸▸ శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్...



కూకట్ పల్లి, అక్టోబర్ 20 (క్రైమ్ మిర్రర్):ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని శేర్లింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ జయ శంకర్ కాలనీలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఆదివారం జయ శంకర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్వారి శశిధర్ ఆధ్వర్యంలో శ్రద్ధ గ్లోబల్ హాస్పిటల్ వారిచే ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి ముఖ్య అతిధిగా శేరిలింగంపల్లి అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి. జగదీశ్వర్ గౌడ్ పాల్గొని మాట్లాడుతు ఉచిత మెడికల్ క్యాంపులను నిర్వహించటం గొప్ప పరిణామం అని అభినందించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు డి. వై. నాయుడు, ఎంబీబీఎస్, ఏ ఎఫ్ ఐ హెచ్(మెడికల్ డైరెక్టర్) సౌమ్య(గైనకాలోజిస్ట్), ఉమా(ఫిజిషియన్), వెంకట కుమారి, విజయ్ భార్గవ్(జనరల్ మెడిసియన్) స్టాఫ్ స్వప్న, సుధారాణి, సువర్ణ, అనిల్ తో కలిసి ప్రజలకు ఈసీజి, బిపి, షుగర్, జనరల్ హెల్త్ గైనకలజిస్ట్, ఫిజీషియన్ సేవలు అందించారు. సుమారు 350 మంది వినియోగించుకున్నారు. కార్యక్రమంలో ఎస్పై ఎం.విగ్నేష్, జయ శంకర్ కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## రుణమాఫీ అమలు చేయడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం

▸▸ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు-తిరుమలేష్

రాజాపేట, అక్టోబర్20(క్రైమ్ మిర్రర్): యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్న ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఒక్కటి నెరవేర్చకుండా ఈ రాష్ట్ర ప్రజలను ఇబ్బందులను గురి చేస్తున్నది ఇందులో భాగంగా బిఆర్ఎస్ పార్టీ కార్యవర్గ అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు పిలుపులో భాగంగా ఆలేరు మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ సునీత మహేందర్ రెడ్డి ఆదేశానుసారం రాజపేటలో గాంధీ చౌదరిస్తా దగ్గర ధర్నా కార్యక్రమం చేయడం జరిగినది. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు తిరుమలేష్ మాట్లాడుతూ రైతులకు వానాకాలం సంబంధించిన పెట్టుబడి సాయం రైతు బందును వెంటనే మంజూరి చేయాలని వారి ఖాతాలో డబ్బులు వేయాలని డిమాండ్ చేయడం జరిగినది. రైతులకు నాణ్యమైన కరెంటు, సబ్సిడీ విత్తనాలు రైతు రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం అయ్యిందని ఆయన తెలపడం జరిగినది.ఎద్దు ఏడ్చిన వ్యవసాయం రైతు ఏడ్చిన రాజ్యం బాగుండదని ఆయన హితువు పలికారు. ఈ కార్యక్రమంలో చామకూర గోపాల్ గౌడ్, మధుసూదన్ రెడ్డి, చింతలపూరి భాస్కర్ రెడ్డి, బేడిద వీరేశం, కాకల ఉపేందర్, తిరుపతి రెడ్డి, పల్లె సంతోష్, గుంటి కృష్ణ, లక్ష్మణ్ నాయక్, దేవ్లా నాయక్, కరీం, పుల్లయ్య, గుర్రం నరసింహులు, రామిండ్ల నరేందర్ ,బిల్ల కుదురు రాజు, కార్తీక్, నేరోళ్ల మల్లేష్, బాలరాజు, చెరుకు కనకయ్య, గుర్రం బాబు, గొల్లల రవి, భగత్ సింగ్ పాండరి, తాడూరి రవి, తుంగ అక్షయ్, గంధ మల్ల సురేష్, వరిమడ్ల బాలకృష్ణ, పాల్గొన్నారు.



## మూసీకి అడ్డుపడితే మరో ఉద్యమం తప్పదు

▸▸ తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్...



కూకట్ పల్లి, అక్టోబర్ 20 (క్రైమ్ మిర్రర్): మూసీకీ అడ్డుపడితే మరో పోరాటం తప్పదని తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్ అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నల్గొండ అంటే పోరాటాల గడ్డ అని రెచ్చగొడితే రెచ్చిపోరని అన్నారు. మూసీకి అడ్డుపడితే కేసిఆర్, కేటీఆర్, హరీష్ రావు ఫాంహౌజులను ముట్టడిస్తామని హెచ్చరించారు. మూసీ నీళ్లతో క్యాన్సర్, గుండె, కిడ్నీ, కాలేయం, ఊపిరితిత్తుల, అలెర్జీ వంటి తీవ్రమైన జబ్బులు వస్తున్నాయని అన్నారు. పదేండ్ల కింద్ర కూలిపోయిన కాళేశ్వరం డీపీఆర్ కు 33 కోట్లు చెల్లించారు ఇప్పుడు మాపై గగ్గోలు చేస్తున్నారు. మూసీ డీపిఆర్ చేసిన మెయిన్ హార్ట్ టీ కంపెనీపై కేటీఆర్ వి అసత్య ఆరోపణలుచేస్తున్నారు. కాళేశ్వరం డీపీఆర్ చేసిన వ్యాప్కోస్ ను ఒరిస్సా, గుజరాత్ బ్లాక్ లిస్ట్ లో పెట్టాయని, కేటీఆర్ స్నేహితుని కంపెనీ గ్లోబరీనాతో పదుల సంఖ్యలో విద్యార్థుల మరణాలుజరుగుతున్నాయని అన్నారు. పదేండ్లు ఎస్సెల్బీసీ సొరంగం పడావుపెట్టి నల్గొండను నాశనం చేసిన కేసిఆర్ కదా అని, ఎస్సెల్బీసీ బేరింగ్ కోసం సీఎం, అమెరికాకు పోయి రాబిన్స్ టన్నెల్ సీఈఓ లాక్ హంను కలిసామని అన్నారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కాళేశ్వరంలో లక్షల కోట్లు దోచుకుతున్నారు. డబ్బుందనే అహంకారంతో ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై రెచ్చిపోయి మాట్లాడుతున్న కేటీఆర్

స్పెల్లింగులు వచ్చా అంటూ మిడిసిపడుతున్న కేటీఆర్ కు సంస్కారంగా మాట్లాడం వచ్చా అని ప్రశ్నించారు. కేసీఆర్, కేటీఆర్ రాజకీయాల కోసం నల్గొండ ప్రజలు బలికావాలా..? అప్పుడు అగ్గిపెట్టే దొరకలేదని హరీష్, శ్రీకాంతాచారి ప్రాణం తీసిండు. ఇప్పుడు కేటీఆర్ బుల్డోజర్లకు అడ్డం పడుకుంటా అంటూ అమాయకులను రెచ్చగొడుతున్నరు. యువకుల ప్రాణాలు తీసేందుకు ప్రయత్నిస్తున్న కేసిఆర్ కుటుంబం రాజకీయాల పట్ల యువకులు జాగ్రత్తగా ఉండాలే అని అన్నారు. ఎస్టీపీల పేరుచెప్పి నల్గొండను ముంచాలని కేటీఆర్ చూస్తున్నారని అన్నారు. కేసిఆర్ దళిత ముఖ్యమంత్రి అబద్ధాన్ని పునికిపుచ్చుకొని, నల్గొండను మోసం చేయాలని చూస్తున్నాడని అన్నారు. మాది పనిచేసే ప్రభుత్వం రూ. 500 గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల కరెంట్ ఫ్రీ, రైతురుణమాఫీ చేసినం ఇంకా చేస్తామని అన్నారు. మూసీ నిర్వాసితులకు నష్టపరిహారంతోపాటు, డబుల్ బెడ్ రూం ఇండ్లు,

కేటీఆర్ వైకరి చూస్తుంటే నల్గొండ ప్రజల రక్తం మరుగుతుందని అన్నారు. రూ. 7 లక్షల కోట్లు దోచుకొని నల్గొండలో ఏ ప్రాజెక్టును పూర్తిచేయలేదు. పనికిరాని మల్లన్నసాగర్ లో మాత్రం 50 టీఎంసీల నీళ్లు నింపారాని, పోలీసులను పెట్టి నిర్వాసితులపై దౌర్జన్యం చేసిన కేసిఆర్ అల్లుడు హరీష్ ఫాంహౌజు భూమికి మాత్రం మినహాయింపు చేశారని అన్నారు. కేసిఆర్ కుటుంబానికి నల్గొండ ప్రజలంటే ఎందుకు అంత కోపం, నల్గొండ ప్రజలకు ఇంత విషం ఇచ్చి చంపండంటూఆవేదన వ్యక్తం చేశారు. కేటీఆర్ మాటలు తీవ్రంగా బాధించాని చెప్పిన గొల్ల జాన్ నల్గొండ ప్రజలు కేటీఆర్ మాటలతో కుమిలిపోతున్నారు. ఇక మాకు పోరాటమే శరణ్యం, వారు వారి వైకరి మార్చుకుంటే మంచిది లేదంటే రాజకార్లను తరిమికొట్టినట్టు తరుముతం అని అన్నారు. మూసీ శుద్ధీకరణకు పూనుకున్న ముఖ్యమంత్రికి గొల్ల జాన్ ధన్యవాదాలు తెలిపారు.

## కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా

▸▸ కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొలన్ హనుమంత్ రెడ్డి...



కుత్బుల్లాపూర్, అక్టోబర్ 20 (క్రైమ్ మిర్రర్): కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటానని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొలన్ హనుమంత్ రెడ్డి అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ లోని మిథిలా నగర్ లో సీసీ రోడ్ పూర్తిగా పాడువటంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో బస్తి వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి, ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి ఫండ్స్ మంజూరు చేయించి ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం బస్తి వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవరెడ్డి, వెంకటేష్, శ్రీధర్, ఎండి గఫ్ఫార్ , ఆమీర్, అజయ్, ఆర్కే టౌన్షిప్ కాలనీ వాసులు సంతోష్, వినయ్ కుమార్, ఉదయ్ ఉల్జీ ఉదయ ,భాస్కర్ మేకల వెంకన్న , రంగనాథ్ వెంకటాలపాటి, సతీష్ దేశాయ్ రెడ్డి, శశిధర్, రమేష్ ,నాగరాజు, మురళి వేణు ,శ్రీనివాస్, ధనంజయ్ వలిపీర్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుతంగా నిరసన తెలిపిన హిందూ సంఘాల పై పోలీసులు లాఠీ చార్జ్ చేయడం అమానుషం...

▸▸ మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్...

కూకట్ పల్లి, అక్టోబర్ 20 (క్రైమ్ మిర్రర్): సికింద్రాబాద్ ముత్యాలమ్మ ఆలయం పై దాడికి నిరసనగా శనివారం సికింద్రాబాద్ బంద్ సందర్భంగా శాంతియుతంగా నిరసన తెలుపుతున్న హిందూ సంఘాలపై పోలీసుల అత్యుత్సాహంతో జరిగిన లాఠీఛార్జ్ లో ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ బీజేవైఎం నాయకుడు సాయి తీవ్రంగా గాయపడ్డాడు. సమాచారం అందుకున్న మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, వడ్డేపల్లి రాజేశ్వరరావు తో కలసి సాయి నివాసానికి వెళ్లి పరామర్శించి ప్రభుత్వం యొక్క తీరును ఎండకడుతూ దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్యప్రకాష్ రావు, హర్షణ పల్లి సూర్యారావు, బోయిన్పల్లి డివిజన్ అధ్యక్షుడు సంతోష్ గౌడ్, డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఫోటో వీడియో గ్రాఫర్స్ నూతన కార్యవర్గం ఎన్నిక



మర్రిగూడ(క్రైమ్ మిర్రర్): మండలంలో నూతన ఫోటో, వీడియో గ్రాఫర్స్ నూతన కార్యవర్గాని ఆదివారం ఎన్నుకున్నారు. నల్గొండ జిల్లా కార్యదర్శి బాకారం అశోక్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ నూతన కమిటీకి అధ్యక్షులుగా వీసం సుందర్, ప్రధాన కార్యదర్శిగా పాషా, కోశాధికారిగా పగడాల నగేష్, ఉపాధ్యక్షులుగా మద్ది రాంబాబు, కార్యదర్శిగా శేఖర్, మహిళా అధ్యక్షురాలుగా మద్ది స్వప్న, గౌరవధ్యక్షులుగా ముక్కురోజ లక్ష్మయ్య, గౌరవ సలహాదారులుగా బండి కిషోర్, కార్యవర్గ సభ్యులు సాయి, సుమన్, వినోద్, జగదీష్, దిలీప్, నరసింహ, హుస్సేన్ లను ఎన్నుకున్నట్లు అశోక్ వెల్లడించారు.

## తోటి విద్యార్థి కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు



మర్రిగూడ(క్రైమ్ మిర్రర్): మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ బిచ్యా నాయక్ దసరా పండగ రోజు రోడ్డు ప్రమాధానికి గురై మరణించిన సంగతి అందరికి తెలిసినదే. మొదటి నుండి బిచ్యా నాయక్ కుటుంబం బీద కుటుంబం కావడంతో, అతని మరణంతో కుటుంబంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న అతని పదవ తరగతి స్నేహితులు బాధిత కుటుంబానికి బాసటగా నిలిచారు. మిత్ర బృందం కలిసి 60 వేల రూపాయలను, నిత్యావసర సరుకులను కుటుంబ సభ్యులకు అందించారు. భవిష్యత్తులో ఆ కుటుంబానికి ఏ సమస్య వచ్చినా తమ వంతు సహాయం చేస్తామని వారు అన్నారు. స్నేహితులు చూపిన ఔదర్యానికి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## రైతాంగానికి ఇచ్చిన ఎన్నికల హామీలను నెరవేర్చాలి

▸▸ ధర్నా నిర్వహించిన బీఆర్ఎస్ నాయకులు

చౌటుప్పల్ అక్టోబర్ 20 (క్రైమ్ మిర్రర్ ): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మునుగోడు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సూచన మేరకు ఆదివారం రైతు రుణమాఫీ, రైతు భరోసా వెంటనే ప్రతి లబ్ధిదారునికి అందజేసేలా నిధులు విడుదల చేయాలని కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా చౌటుప్పల్ పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో జాతీయ రహదారి వద్ద రోడ్డుపై బైఠాయించి ధర్నా కార్యక్రమం నిర్వహించారు.అనంతరం బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి నేడు రైతులను, ప్రజలను వివిధ రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ పార్టి ,రేవంత్ రెడ్డి ఇప్పటికైనా అన్ని విషయాలు తెలుసుకుని, రైతులకు లబ్ధిదారులందరికీ రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా నిధులు విడుదల చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ,మండల నాయకులు, కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వానిది రైతు బంధు ఎత్తివేసే కుట్ర..

▸ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మురళీధర్ రెడ్డి

**కేశంపేట,(క్రైమ్ మిర్రర్):** రైతు భరోసాపై ఆశలు పెట్టుకున్న రైతాంగానికి కాంగ్రెస్ సర్కార్ మొండి చేయి చూపిందని,వానాకాలం సీజన్ నుండే రైతు బంధుకు ఎగనామం పెట్టడం ద్వార రైతు బంధు ఎత్తివేసే కుట్రకు కాంగ్రెస్ ప్రభుత్వం తెరలేపిందని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మురళీధర్ రెడ్డి. అన్నారు. రైతన్నలకు మద్దతుగా అధిష్ఠానం పిలుపుమేరకు బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు మండల కేంద్రంలో ఆదివారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడుతున్న రైతన్నకు నేటికీ రైతు భరోసా ఇవ్వకపోవడం అత్యంత దుర్మార్గమని,రైతు భరోసా విధి విధానాలతో రైతుబంధు పథకాన్ని శాశ్వతంగా ఎత్తగొట్టే కుట్రలు కాంగ్రెస్ సర్కార్ చేస్తుందని విమర్శించారు. వెంటనే రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులను జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గంద్ర జగదీశ్వర్ గౌడ్,పల్లే నర్సింగ్ రావు, జమాల్ ఖాన్, వెంకటరెడ్డి, నవీన్ కుమార్,మల్లేష్ యాదవ్, కృష్ణయ్య,జగన్ నాయక్ ,శ్రీశైలం గౌడ్, వేణుగోపాల్, సాజిద్,శ్రీనివాస్, ప్రేమ్ కుమార్ గౌడ్, వెంకటేష్ ,సురేష్ గౌడ్, వెంకటయ్య,లక్ష్మీనారాయణ, గోపాల్,యాదగిరి, రాజు,తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదల వరం

▸ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బాత్క శేఖర్ యాదవ్



**సంస్థాన్ నారాయణపుర్, అక్టోబర్20(క్రైమ్ మిర్రర్ ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల అల్లందేవి చెరువు గ్రామానికి చెందిన బి.రాణి 60,000ఎల్.లక్ష్మి 60,000 అన్యాలపు గోపమ్మ, 60,000, సుర్వి జంగయ్య 52,000 లకు ముఖ్యమంత్రి సహాయనీది చెక్కులు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సిఫార్సు చేయగా ఈ చెక్కులను అల్లందేవి చెరువు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బాత్క శేఖర్ యాదవ్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సుర్వి చంద్రం గౌడ్, నర్సింహా, ముత్యాలు, జంగయ్య, నర్సింహా, యాదయ్య, జిగేల్, మహేష్, మణితేజ్, ఉపేందర్, గాలయ్య,దామోదర్, లింగస్వామి,సురేష్, రాజు, భగవంతు, సత్తమ్మ, వసంత గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## స.హ. చైతన్య వేదిక జిల్లా అధ్యక్షుడిగా కర్నాటి శ్రీహరి నియామకం



**చందూరు, క్రైమ్ మిర్రర్:** నాంపల్లి మండలానికి చెందిన ఉన్నత విద్యావంతుడు, సామాజిక ఉద్యమ నాయకుడు కర్నాటి శ్రీహరి సమాచార హక్కు చైతన్య వేదిక నల్గొండ జిల్లా నూతన అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఆదివారం ఈ మేరకు చందూరు మండల కేంద్రంలో సమాచార హక్కు చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు కాసాల వెంకట్ రెడ్డి చేతుల మీదుగా శ్రీహరి నియామక పత్రం అందుకున్నారు. అనంతరం శ్రీహరి మీడియాతో మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ప్రాముఖ్యత గురించి తెలుసుకుని, వినియోగించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తన పట్ల ఎంతో విశ్వాసంతో జిల్లా అధ్యక్షులుగా ఎంపిక చేసినందుకు గాను ఈ సందర్భంగా ఆయన కాసాల వెంకట్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# అ'పూర్వ' సమ్మేళనం...వెల్లివిరిసిన ఆనందం...!!

▸ ఘనంగా ఎల్లకొండ 2001-02 టెన్త్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం...!!

▸ విద్యార్థుల ఉన్నతే గురువులకు ఆనందం...!!

▸ పూర్వ విద్యార్థులకు సూచించిన ఆనాటి ఉపాధ్యాయులు...!!



**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** ఎక్కడో పుట్టి..ఎక్కడో పెరిగి చిన్ననాటి నుండి ఒకే విద్య సంస్థలో చదివిన పూర్వ విద్యార్థులు 22 సంవత్సరాల తర్వాత ఆత్మీయ వేదికపై కలుసుకున్నారు.ఈ సందర్భంగా గురువారం త్రిపుర రిసార్ట్ లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఎల్లకొండ ఉన్నత పాఠశాలలో 2001-02 జ్ఞాపకాలను అప్పటి టెన్త్ క్లాస్‌లో వీరు చేసిన అల్లరి చేష్టలను,ఉపాధ్యాయులతో కలిసి, అప్పటి ఆట, పాటలను వారు గుర్తు చేసుకుంటూ ఆనందోత్సవాలతో గడిపారు.ఎన్నో సంవత్సరాల తర్వాత ఒకరితో ఒకరు చిన్ననాటి స్నేహితులను కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని వారు ఆలింగనం చేసుకుంటూ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా తమకు పాఠాలు నేర్పిన ఆనాటి ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు మేళ, తాళాలు,చప్పుళ్లతో సాంప్రదాయ పద్ధతిలో సభా స్థలానికి ఆహ్వానించి ఉపాధ్యాయులకు పుష్ప గుచ్చాలు అందజేస్తూ వేదిక పైకి పిలిచి శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమాని ఉద్దేశించి ఉపాధ్యాయులు మాట్లాడుతూప్రస్తుత సమాజంలో నైతిక విలువలు,సమాజ అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. తమ పిల్లల చదువుపై ఒత్తిడీ చేపట్టవద్దని అభిప్రాయం మేరకే ముందుకు సాగితే విజయం తథ్యమని చెప్పారు. వివిధ స్థాయిల్లో అందరూ పనిచేస్తున్నప్పటికీ 22 సంవత్సరాల తర్వాత ఒకే చోట కలుసుకోవడం శుభపరిణామం అని అన్నారు.విద్యార్థులందరూ ఒక చారిటీని ఏర్పాటు చేసు కొని సమాజసేవగా సహాయం తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు రమణకుమారి, అంజయ్య, హిమామ్,రామకృష్ణారెడ్డి,రాజు,ప్రతాప్,మనోహర్,బాల కుమార్, వెంకటేశ్వర్లు, మల్లికార్జున్,,ఆనాటి పూర్వ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ

**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, మాడుగులపల్లి:** నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం పరిధిలోని పాములపహాడ్ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ ను గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు తండు సైదులు గౌడ్ అధ్యక్షతన మరియు తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం మిర్యాలగూడ డివిజన్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల రాములు గౌడ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఎంతో ఘనంగా విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదానం దాత నేమ్మికంటి శ్రీనివాస్ శిరీష సహకారంతో గ్రామంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.. అనంతరం జెర్రిపోతుల రాములు గౌడ్ మాట్లాడుతూ.... 17వ శతాబ్దంలో భారతదేశంలో మొగల్ రాజుల వలస పాలన నడుస్తున్న సమయంలో స్థానిక దొరలు జమీందారులు వారికి తొత్తులుగా మారి పేద ప్రజలను దొరల గండీలో బంధించి నానారకాలుగా హింసిస్తూ ఎట్టి చాకిరి చేయించే సమయంలో ప్రజలకు పేద ప్రజలకు అండగా ఆ దోపిడీల రాక్షస పాలనకు వ్యతిరేకంగా ఒక సామాన్యమైన గీత కార్మికుడు కుల మతాలకు అతీతంగా బహుజనలను ఏకం చేసి ఆ నిరుపేదల ఉక్కుసంకెళ్లను తెంచటానీకి తన ప్రాణాలను పణంగా పెట్టి విరోచితంగా పోరాడి వారిని బంధ విముక్తులను చేసి గొప్ప ధైర్యశాలి అనిపించుకున్నారు అని గుర్తు చేశారు. ఇంతటి గొప్ప చరిత్ర కలిగిన తొలి విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గురించి భారత ప్రజలందరికీ తెలిసే తెలిసే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయన విగ్రహాలను పెట్టడమే గాక ఆయన చరిత్రను పాఠ్యపుస్తకాలలో ప్రచురించి భావితరాలకు అందజేయాలని అదేవిధంగా దీనికోసం బహుజనులందరూ ఐక్యంగా పోరాడాలని ఆయన సూచించారు.. ఈ కార్యక్రమంలో గ్రామ గౌడ సంఘం ఉపాధ్యక్షులు శేషగాని పెద్ద వెంకన్న గౌడ్, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు భక్తుల సోమయ్య గౌడ్, గ్రామ గౌడ సంఘం సభ్యులు, గ్రామ గౌడ సంఘం యూత్ అధ్యక్షులు వేముల సందీప్, సహకరించిన దాతలు, గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు..



# మున్నూరుకాపు సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపిన మున్నూరుకాపు యువజన సంఘం అధ్యక్షుడు - మ్యాడ శ్రీనివాస్ పటేల్**

**జగిత్యాలజిల్లా ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** బీర్ పూర్ మండల కేంద్రములోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఆవరణంలో ఆదివారం రోజున అన్ని గ్రామాల మున్నూరుకాపు సంఘ సభ్యుల ఆధ్వర్యంలో మండల కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఎన్నికల్లో మున్నూరుకాపు మండల అధ్యక్షులుగా చీర్నేని రాజశేఖర్, గౌరవ అధ్యక్షులు జెగిశెట్టి శ్రీనివాస్ , ఉపాధ్యక్షులుగా రామకిస్ట్ గంగాధర్, తాటి గంగాధర్, ప్రధాన కార్యదర్శి చుక్క జనార్దన్, కోశాధికారి సైండ్ల మల్లేశం, కార్యదర్శిలుగా గురునాథం మల్లేశం, మ్యాడ మల్లేశం, కొల్లూరి ప్రభాకర్, సలహాదారులుగా మ్యాడ జనార్దన్,మెండు గంగాధర్, కార్యవర్గ సభ్యులుగా చిర్నేని నరేష్, సల్ల లక్ష్మణ్, పూదరి గణేష్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మున్నూరు సంఘం కులస్తులు తెలిపారు. అధ్యక్షుడు మాట్లాడుతూ బీర్ పూర్ మున్నూరుకాపు కుల బంధువులందరికీ అన్నీ విధాలుగా ఎల్లవేళలో సేవలు అందిస్తానని నూతనంగా ఎన్నికైన మున్నూరుకాపు సంఘం మండల అధ్యక్షులు చిర్నేని రాజశేఖర్ తెలిపారు. ఏకగ్రీవంగా ఎన్నుకున్న మండల మున్నూరుకాపు బంధువులకు కృతజ్ఞతలు తెలిపారు.ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ మండలంలో మున్నూరుకాపు ఉన్నతికి కృషి చేస్తామని, మున్నూరుకాపు సంఘాల అభ్యున్నతికి పాటుపడుతామని మున్నూరుకాపులు ఐక్యంగా ఏకతాటిపై ఉండేలా కృషి చేస్తామని తెలిపారు. ఎన్నికైన వారందరికీ శాలువాతో సన్మానము చేశారు.



## కాలనీల్లో నెలకొన్న సమస్యలను పక్కా ప్రణాళికతో పరిష్కరిస్తున్నాం - కౌన్సిలర్ కావ్యశ్రీరాములు.

**గండిపేట్(క్రైం మిర్రర్):** కాలనీల్లో నెలకొన్న సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపించేందుకు పక్కా ప్రణాళికతో ముందు వెళ్తున్నామని కౌన్సిలర్ కావ్యశ్రీరాములు అన్నారు. ప్రజెంట్ వ్యాలీ, శ్రీనివాస కాలనీ వాసులు ఆదివారం ఆమెను కలిసి కాలనీలలో నెలకొన్న డ్రైనేజీ, రోడ్ల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాలకు ప్రజెంట్ వ్యాలీ కాలనీ, శ్రీనివాస కాలనీలో రోడ్లు పూర్తిగా గోతులమయంగా మారాయన్నారు. అలాగే డ్రైనేజీ వ్యవస్థ సైతం పాడైపోయాయన్నారు. ఈ ప్రాంతాల్లో కొత్త డ్రైనేజీ పైపులైన్‌లను వేసేందుకు ప్రతిపాదనలను సిద్ధం చేశామన్నారు. డ్రైనేజీ పనులు పూర్తైన వెంటనే కొత్త రోడ్లను వేస్తామన్నారు. ఈ విషయమై అధికారులతో ఇప్పటికే స్పందించామని ఎస్టిమేషన్ చేయించి పనులను త్వరలోనే ప్రారంభించి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి. అవినాష్, శ్రీనివాస కాలనీ అధ్యక్షులు బాబురావు, మాధవరెడ్డి, రామస్వామి, కృష్ణకుమార్, ప్రెజెంట్ వ్యాలీ కాలనీ అధ్యక్షులు రాజేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ సభ్యత్వ నమోదులో కష్టపడి పని చేయాలి
## రాజేంద్రనగర్ నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్‌రెడ్డి

**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రతి నాయకుడు, కార్యకర్త భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కష్టపడి పని చేయాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కాటేదాన్‌లోని బీజేపీ పార్టీ కార్యాలయంలో డివిజన్ అధ్యక్షులు అడికే జనార్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించిన భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు బూత్ కోఆర్డినేటర్‌ల సమీక్షా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో తోకల శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై పార్టీ క్యాడర్‌కు దిశానిర్దేశం చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పకుండా డివిజన్‌లోని ప్రతి బూత్‌లో 400 మంది చొప్పున డివిజన్ వ్యాప్తంగా 20 వేల సభ్యత్వాన్ని టార్గెట్ చేసుకోవాలన్నారు. బీజేపీ పార్టీలో చేరడానికి యువత సిద్ధంగా ఉన్నారన్నారు. డివిజన్‌లో గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీకి మంచి ఆదరణ మెజార్టీ లభించిందన్నారు. అదే స్ఫూర్తితో మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరే విధంగా ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జోగి రవి, రావుల భాస్కర్, సురేందర్‌రెడ్డి, పి.సంతోష్ గౌడ్, నర్సిరెడ్డి, ఉడుత లక్ష్మి, గుట్టి జనార్ధన్‌రెడ్డి, రామారావు, బూత్ కోఆర్డినేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# హమాలీ కార్మికులను ఆదుకోవడంలో ప్రభుత్వాలు విఫలంఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజు




గండిపేట్(క్రైం మిర్రర్): హమాలి కార్మికులు మూటలు మోస్తూ చాలా బరువులు ఎత్తుతూ నిరంతరం పనిచేసే వీరి బ్రతుకులు చాలా దుర్భరంగా ఉన్నాయని, వీరిని ఆదుకోవడంలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలం అయ్యాయని ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజు అన్నారు. ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హమాలి కార్మికుల జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశం రాజేంద్రనగర్లోని ఏఆర్ దేవరాజ్ భవన్ లో కే.రామస్వామి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 20 లక్షలకు పైన హమాలీ కార్మికులు పనిచేస్తున్నారని సంఘటిత రంగం, అసంఘటిత రంగంలో వీరు పని చేస్తున్నారని వీరికి ఎలాంటి భద్రత లేదని ఆయన ఆవేదన చెందారు. హమాలీ కార్మికుల తో ప్రభుత్వాలు శ్రమ చేయించుకుని ఆర్థిక దోపిడీ చేస్తున్నాయని ఆయన విమర్శించారు. అమాలి బ్రతుకులు బాగుపడాలి అంటే సంఘం పెట్టుకొని పోరాడాలి అని ఆయన అన్నారు. కమ్యూనిస్టులు లేకపోతే ఏఐటీయూసీ సంఘం లేకపోతే అమాలి కార్మికుల బ్రతుకులు మరింత అద్వానంగా ఉండేవని ఆయన అన్నారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం తుంగలో తొక్కిందని మండిపడ్డారు. జిల్లా వ్యాప్తంగా హమాలీలు అందరూ ఒక్కటిగా ఉండి హక్కుల కోసం నిలబడి పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు మాట్లాడి అనంతరం హమాలి సంఘం నూతన కమిటీని ప్రకటించారు. నూతన కమిటీకి ప్రధాన కార్యదర్శిగా కె.రామస్వామి, జిల్లా అధ్యక్షులుగా యాదయ్య, కార్యనిర్వాహక అధ్యక్షునిగా రాజు , ఉప ప్రధాన కార్యదర్శిగా కృష్ణ వీరితో పాటు 21 మంది తో నూతన కమిటీని పానుగంటి పర్వతాలు ప్రకటించారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి, వడ్ల సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు సక్రు నాయక్, స్వామి, అమాలి కార్మికులు పాల్గొన్నారు.

# రైతు భరోసా కల్పించాలని దౌల్తాబాద్ లో బిఆరెస్ నిరసన దీక్ష

- వర్షాకాల రైతు భరోసాను వెంటనే రైతుల ఖాతాలో జమచెయ్యాలి
- నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి డిమాండ్



హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 20 : రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాల రైతు భరోసా వెంటనె చెల్లించాలని బిఅరెస్ పార్టీ ఆధ్వర్యంలో హత్నూర మండలం దౌల్తాబాద్ చౌరస్తాలో భారీ నిరసన దీక్ష చేపట్టారు. ఈ నిరసన దీక్షలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి పాల్గొని తన మద్దతు ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన మాటకు కట్టుబడి రైతు భరోసాను రైతుల ఖాతాల్లో జమచేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఆమె ఎండగట్టారు. జై జవాన్ జై కిసాన్ అంటూ నినాదాలు చేశారు. దౌల్తాబాద్ చౌరస్తా లో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. సిఎం డౌన్ డౌన్ అంటూ బిఆరెస్ కార్యకర్తులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ నిరసన దీక్షా కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ చంద్రా గౌడ్, మాజీ లేబర్ బోర్డు వెల్ఫేర్ ఛైర్మన్ వుమ్మన్న గారి దేవేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వావిలాల నర్సింలు , సీనియర్ బిఆర్ఎస్ నాయకులు కొన్యాల నర్సింహారెడ్డి, రాంచెంద్రారెడ్డి, దామోదర్ రెడ్డి, కృష్ణ, శ్రీకాంత్, వీరేందర్ , కిషోర్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నేతలు, శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

- రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జి.రాజేందర్‌గౌడ్



గండిపేట్(క్రైం మిర్రర్): రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జి.రాజేందర్‌గౌడ్ తెలిపారు. పి.వి.నర్సింహ్మారావు ఎక్స్‌ప్రెస్‌వే పిల్లర్ నెంబర్ 191 వద్ద మెహిదీపట్నం నుంచి ఆరాంఘర్ వైపు వచ్చే దారిలో రోడ్డు పక్కన ఉన్న కల్వర్టు వద్ద ఎలాంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్ పోలీసులు బారికేట్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ జి.రాజేందర్‌గౌడ్ మాట్లాడుతూ ప్రజలు వాహనాలను నడిపే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ నియమనిబంధనలను పాటిస్తు సురక్షిత డ్రైవింగ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ ఎస్.రాజేందర్, కానిస్టేబుల్ సురేష్, హెచ్.జి.చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## ఏ ఎన్నికలు వచ్చినా విజయం బిజెపిపిదే : కోలను శంకర్ రెడ్డి



బాలాపూర్ (క్రైమ్ మిర్రర్): బాలాపూర్ మండల కేంద్రంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలన్ శంకర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కొలన్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలే ఊపిరిగా, ప్రజలే దేవుళ్ళు గా కొలిచే పార్టీ బిజెపి మాత్రమే అని భవిష్యత్తులో ఏ ఎన్నికలు వచ్చినా విజయం బిజెపిపిదే అన్నారు. ఈ కార్యక్రమములో బిజెపి స్థానిక నాయకులు పెద్దింటి సుధాకర్, ప్రభాకర్ రెడ్డి, నరేష్, రవి కుమార్, మహేందర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో గేదె మృతి

జగిత్యాలజిల్లా ప్రతినిధి (క్రైమ్ మిర్రర్): గొల్లపెల్లి మండలము గుంజపడుగు గ్రామంలో గడ్డి మేస్తూ ఓ గేదె ప్రమాదవాసతు ట్రాన్స్‌ఫార్మర్‌కి తగలగా అక్కడికక్కడే మృతి చెందిందని గేదె పాడి రైతు మారం చిన్న చంద్రయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం సుమారు సాయంత్రం 5 గంటల సమయంలో విద్యుత్ షాక్ తో చనిపోయింది



## అత్యుత్తమ సామాజిక సేవా అవార్డుతో రాజేంద్రనగర్ ఉపకమీషనర్ రవికుమార్‌కు సత్కారం




గండిపేట్(క్రైం మిర్రర్): సమాజంలోని ప్రతి ఒక్కరు సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని రాజేంద్రనగర్ సర్కిల్ జీహెచ్ఎంసీ ఉపకమీషనర్ కె.రవికుమార్ అన్నారు. మాదాపూర్‌లోని హైటెక్‌లో యాక్ట్ నవ్ వాలంటీర్ ఆర్గనైజేషన్ ద్వార అత్యుత్తమ సమాజిక సేవకు గాను రవికుమార్‌ను హెూమియోపతి డాక్టర్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయనకు మెమోంటో అందించి శాలువాలతో సత్కరించారు. అనంతరం వికలాంగులకు చక్రాల కుర్చీలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఉపకమీషనర్ రవికుమార్ మాట్లాడుతూ తాను చేస్తున్న సేవలను గుర్తించి తనను సన్మానించడం సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించి సమాజంలోని పేద వారికి అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# కేశవులు గురుస్వామి చేతుల



- మీదుగా గురు పురస్కార అవార్డు అందుకున్న-బొబ్బిళ్ళ మురళి గురుస్వామి

చౌటుప్పల్ అక్టోబర్ 20 (క్రైమ్ మిర్రర్ ):మహా శాస్త్ర సేవా సంఘం హైదరాబాద్ వారు మణికంఠ ఫంక్షన్ హాల్ ఉప్పల్ హైదరాబాదులో ఏర్పాటుచేసిన గురు పురస్కారం ప్రధాన ఉత్సవ కార్యక్రమంలో ఆదివారం గురు పురస్కారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రానికి చెందిన బొబ్బిళ్ళ గురుస్వామికి గురు పురస్కారాన్ని ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మహా శాస్త్ర సేవా సంఘం ట్రస్ట్ చైర్మన్ సూదగాని రాజు గురుస్వామి , వారి ట్రస్ట్ సభ్యులు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం అతిధులుగా కేరళ నుండి శ్రీ నాయర్ పొట్టి తంత్రి, నరసింహ తాంత్రి, రాజు దేశ్ పాండే గురుస్వామి అఖిలభాతయ ప్రత్యక్ష ప్రచార సమితి వ్యవస్థాపకులు, కేశవులు గురుస్వామి చేతుల మీదుగా ఈ గురు పురస్కార అవార్డు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు గురు స్వాములు మాట్లాడుతూ.. ఈ సంవత్సరం శబరిమల కేరళలో ఏర్పాట్ల గురించి ప్రతి సంవత్సరం శబరిమలకు వెళ్లే భక్తుల్లో 70 శాతం తెలుగు వాళ్లే ఉంటున్నారు. కాబట్టి అక్కడ యాత్రికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సందర్భంలో ట్రావెన్కోర్ దేవస్థానం బోర్డు శబరిమల వారు భక్తులకు దర్శనం వసతులు ఏర్పాటు చేయాలని కోరారు అదేవిధంగా శబరిమలకే దీక్ష చేసి వెళ్లే అయ్యప్ప భక్తులు స్వామి వారికి ప్రధానంగా నెయ్యాభిషేకం చేస్తాం కాబట్టి నాణ్యమైన నెయ్యిని ఇరుముడి టెంకాయలు నిప్పుకొని స్వామివారికి అభిషేకం జరిగే విధంగా తగు జాగ్రత్తలు భక్తులు తీసుకోవాలని గురుస్వాములు కోరారు ఈ సంవత్సరం కూడా శబరిమలకు రద్దీ బాగా ఎక్కువ ఉంటుందని శబరిమలలో దేవాలయ కమిటీ వారు పెద్ద వయసు వారికి చిన్న పిల్లలకు ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేసి ఘర్షణ సౌకర్యం ఏర్పాటు చేయాలని గురుస్వాములు కోరారు ఈ సందర్భంగా మురళీ గురుస్వామి మాట్లాడుతూ... గురు పురస్కారం తీసుకున్న నాకు మరింత బాధ్యతగా పెరిగిందని సందర్భంగా నాకు ఈ గురు పురస్కారం ఇచ్చినటువంటి మహాశాస్త్ర ట్రస్ట్ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహా శాస్త్ర సేవా సంఘం ట్రస్ట్ చైర్మన్ సూదగాని రాజు, ట్రస్ట్ సభ్యులు గురుస్వాములు తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.
93934 46188